ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 15-10.2025 సమయం : 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 2047 నాటికి దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చడంలో ఓడరేవులు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఓడరేవులు, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు.
2. అంతర్గత భద్రత పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజీలేని విధానం వలన 2026 మార్చి నాటికి నక్సలిజం పూర్తిగా నిర్మూలనవుతుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.
3. రాజస్తాన్ లోని జైసల్మేర్ లో స్లీపర్ బస్సు అగ్ని ప్రమాదంలో మృతుల సంఖ్య 21కి పెరిగింది.
4. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ క్రీడల అభివృద్ధికి జాతీయ క్రీడా పాలన ముసాయిదాపై ప్రజల నుంచి అభిప్రాయాన్ని ఆహ్వానిస్తోంది.

-------------------------

**SONWAL-MARTIME PORTS**

2047 నాటికి దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చడంలో ఓడరేవులు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఓడరేవులు, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు. న్యూఢిల్లీలోని న్యూ మంగళూరు పోర్టు స్వర్ణోత్సవ సమావేశంలో మాట్లాడుతూ, 2047 నాటికి భారతదేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే దార్శనికతను సాకారం చేసుకోవడంలో దేశ ఓడరేవులు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన చెప్పారు. న్యూ మంగళూరు పోర్టు మన దేశంలో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న ఓడరేవులలో ఒకటి అని ఆయన అన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఈ పోర్టు కొన్ని వేల టన్నుల సరుకును నిర్వహించే స్థాయి నుండి 46 మిలియన్ టన్నులకు పైగా పెరిగిందని ఆయన అన్నారు. స్థిరత్వం పట్ల దాని నిబద్ధతను

సోనోవాల్ ప్రశంసించారు, ఈ పోర్టు ఇప్పుడు పూర్తిగా సౌరశక్తిపై పనిచేస్తుందని ఆయన చెప్పారు.

**S/B - SONOWAL**

**NSD**

-----------------------

**BANDI**

మహారాష్ట్రలోని గడ్చిరోలిలో సీనియర్ మావోయిస్టు నాయకుడు మల్లోజుల వేణుగోపాల్ రావు తన కేడర్‌కు చెందిన 60 మంది సభ్యులతో కలిసి లొంగిపోవడం నక్సలిజంపై దేశంలో జరుగుతున్న పోరాటంలో ఒక ప్రధాన మలుపు అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో అమలు చేస్తున్న బలమైన, ఫలితాల ఆధారిత, సమయానుకూల వ్యూహం విజయవంతమైందని సామాజిక మాధ్యమ పోస్టులో బండి సంజయ్ పేర్కొన్నారు. మార్చి 2026 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించాలనే కేంద్ర హోంమంత్రి లక్ష్యం నెరవేరబోతోందని, అంతర్గత భద్రత పట్ల ప్రభుత్వం రాజీలేని విధానం స్పష్టమైన ఫలితాలను ఇస్తోందని ఆయన అన్నారు.

**DESK**

---------------------

**CHHATTISGARH-MAOISTS**

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో ఈరోజు 10 మంది మహిళా మావోయిస్టులతో సహా 27 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో పదహారు మందిపై యాభై లక్షల రూపాయల రివార్డు ఉంది. సుక్మా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కిరణ్ చవాన్, కేంద్ర రిజర్వు పోలీస్ దళం అధికారుల ఎదుట వారు ఆయుధాలు అప్పగించారు.

**NSD**

-----------------------

**NAXAL- MHA**

మరోవైపు నక్సలిజానికి ఎక్కువగా ప్రభావితమైన జిల్లాల సంఖ్యను ఆరు నుండి మూడుకి

తగ్గించామని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, సుక్మా, నారాయణ్‌పూర్ వామపక్ష తీవ్రవాదం ఎక్కువగా ప్రభావితమైన జిల్లాలు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వ సంకల్పం వైపు ఈ సంఖ్యలు ఒక పెద్ద అడుగును ప్రదర్శిస్తాయని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

----------------------

**MOS-SCIENCE & TECHNOLOGY**

కేరళలోని తిరువనంతపురంలో, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ విద్యుత్ స్వాస్థ్య అనే ఒక వినూత్న పెడల్ సహాయంతో కూడిన వ్యవస్థను ఆవిష్కరించారు. ఇది కండరాల శక్తిని విద్యుత్తుగా మార్చి చిన్న ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను ఛార్జ్ చేసే ఫిట్‌నెస్ ను స్థిరత్వాన్ని ప్రోత్సహిస్తుంది. CSIR నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్ డిసిప్లినరీ సైన్స్ అండ్ టెక్నాలజీ స్వర్ణోత్సవం గ్రాండ్ ఫినాలేను డాక్టర్ జితేంద్ర ప్రసాద్ ప్రారంభించారు. ప్రతిదానికీ ప్రభుత్వంపై మాత్రమే ఆధారపడటం మానేసి, స్వయం స్థిరమైన ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను సృష్టించాలని ఆయన సంస్థలకు విజ్ఞప్తి చేశారు. ఇన్‌స్టిట్యూట్ అభివృద్ధి చేసిన బయో మెడికల్ వ్యర్థాల ప్రాసెసింగ్ విదానం దేశానికే ఒక నమూనా అని మంత్రి అన్నారు.

**NSD**

----------------------

**RAJASTHAN-ACCIDENT**

రాజస్థాన్ లోని జైసల్మేర్ లో స్లీపర్ బస్సు అగ్ని ప్రమాదంలో మృతుల సంఖ్య 21కి పెరిగింది. తీవ్రంగా గాయపడిన 10 ఏళ్ల బాలుడు ఈ ఉదయం చికిత్స పొందుతూ మరణించాడు. మరో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని జోధ్‌పూర్‌లోని మహాత్మా గాంధీ ఆసుపత్రి యంత్రాంగం తెలిపింది. ఇలా ఉండగా అనేక మంది మృతదేహాలు బాగా కాలిపోయాయి గుర్తించలేని విధంగా ఉడడంతో బాధితుల గుర్తింపును నిర్ధారించడానికి జోధ్‌పూర్, జైసల్మేర్ ఆసుపత్రులలో DNA నమూనాలను సేకరిస్తున్నారు. నిన్న మధ్యాహ్నం జైసల్మేర్ నుండి జోధ్‌పూర్‌కు వెళ్తున్న ప్రైవేట్ AC స్లీపర్ బస్సులో ఎయిర్ కండిషనింగ్ సిస్టమ్‌లో అనుమానాస్పద షార్ట్

సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో ఈ విషాద సంఘటన జరిగిన సంగతి తెలిసిందే.. 19 మంది ప్రయాణికులు అక్కడికక్కడే సజీవ దహనం కాగా, మరో ఇద్దరు చికిత్స పొందుతూ మరణించారు. గాయపడిన 15 మంది ప్రయాణికులు జోధ్‌పూర్‌లోని మహాత్మా గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో ఎక్కువ మంది జైసల్మేర్, జోధ్‌పూర్ సమీప జిల్లాలకు చెందినవారని అధికారులు తెలిపారు.

**NSD**

----------------------

**KARNATAKA-SITHARAMAN**

ఉత్తర కర్ణాటక, కొప్పల్‌లోని మెథగల్ గ్రామంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు రైతు శిక్షణ సాధారణ సౌకర్యాల కేంద్రాన్ని ప్రారంభించారు. MP LADS కింద ఆర్థిక సహాయంతో నిర్మించిన ఈ సౌకర్యాన్ని జాతీయ వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి బ్యాంక్ - నాబార్డ్ అమలు చేసింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... శిక్షణ కేంద్రం - సాధారణ సౌకర్యం రైతు ఉత్పత్తిదారుల సంస్థకు, ఇతరులకు ఆహార ప్రాసెసింగ్‌లో సహాయపడుతుందని, ఆధునిక వ్యవసాయ పద్ధతులను తెలియజేస్తుందని అన్నారు. ఈ కేంద్రం 840 మెట్రిక్ టన్నుల మామిడి, 600 మెట్రిక్ టన్నుల బొప్పాయిని ప్రాసెస్ చేయగలదని, ఎండిన పొడిని, రసం గుజ్జును తయారు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలియజేశారు. GST 2.0 సంస్కరణలలో ట్రాక్టర్లు, టిల్లర్లు, వ్యవసాయ యంత్రాలు, బయో పురుగుమందులు, ఎరువులు, సూక్ష్మ పోషకాలపై 12 శాతం ఉన్న పన్నులను ఐదు నుండి సున్నా శాతానికి తగ్గించినట్లు ఆమె చెప్పారు.

**NSD**

----------------------

**SVP ACADEMY**

ఈ నెల 17న హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో జరిగే పాసింగ్ అవుట్ పరేడ్‌లో 65 మంది మహిళా అధికారులు సహా మొత్తం 190 మంది ఆఫీసర్

ట్రైనీలు పాల్గొంటారు. శిక్షణ పొందిన వారిలో నేపాల్, భూటాన్, మాల్దీవులకు చెందిన 16 మంది విదేశీ అధికారులు ఉన్నారు. 77వ రెగ్యులర్ రిక్రూట్స్ బ్యాచ్ ఇండియన్ పోలీస్ సర్వీస్ ఆఫీసర్ ట్రైనీలు అకాడమీలో ప్రాథమిక కోర్సు శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ అమిత్ గార్గ్ మీడియాతో మాట్లాడుతూ...

**(S/B- అంజిత్ ఎ నాయర్)**

**DESK**

--------------------------------

**SPORTS**

జాతీయ క్రీడా పాలన చట్టం 2025 కింద జాతీయ క్రీడా పాలన నియమాల ముసాయిదా మూడు సెట్లపై అభిప్రాయాలను తెలపాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ప్రజలను ఆహ్వానించింది. . జాతీయ క్రీడా పాలన చట్టం, 2025 అమలును సులభతరం చేయడానికి ఈ నియమాలను రూపొందించారు.

**NSD**

**----------------------------**

**MANOGYAN DP-1 15.10.2025**
**SONWAL-MARTIME PORTS**

Minister of Ports, Shipping and Waterways Sarbananda Sonowal has said that Ports sector will play an important role in making the country Viksit Bharat by 2047. Speaking at the Golden Jubilee Curtain Raiser of New Mangalore Port in New Delhi, he emphasized that the country's ports have a crucial role in realizing the vision of making India a 30 trillion-dollar economy by 2047. He said that New Mangalore Port is one of the best performing ports of our nation. He added that over the years the port has grown from the level of handling just a few thousand tonnes of cargo to over 46 million tonnes during the last financial year. Mr Sonowal commended its commitment to sustainability, he further added that the

port now operates entirely on solar power.

**BYTE-Sarbananda Sonowal**

**SAKLEN/PH/AMAN/1353**

**MANOGYAN : SAPNA DP-I**
**15.10.2025**
**MOS-SCIENCE & TECHNOLOGY**

In Thiruvananthapuram, Union Minister for Science and Technology Dr. Jitendra Singh unveiled Vidyut Swasthya, an innovative pedal assisted exercise system that converts muscular energy into electricity to charge small electronic gadgets while promoting fitness and sustainability. Dr. Jitendra Prasad was inaugurating the grand finale of golden jubilee of CSIR National Institute for Interdisciplinary Science and Technology. He appealed the institutions to stop depending only on the Government for everything and create a self sustainable innovation ecosystem. Minister also said the bio medical waste processing system developed by the institute is a model for entire country. The institute from the god's own country will turn this land into the land driving India's future economic surge, Minister added. Dr. Jitendra Singh also inaugurated Artificial Intelligence and Machine Learning laboratory, along with several other advanced facilities at the institute. Former Union Minister Rajeev Chandrasekhar also attended the function.

**<><><>SMITHY/T'PURAM'/MAIL/1412 HRS**

**MANOGYAN : SAPNA DP-I**
**15.10.2025**
**RAJASTHAN-ACCIDENT**

The death toll in the Jaisalmer sleeper bus fire tragedy has risen to 21. A 10-year-old boy, who had suffered severe burn injuries, succumbed to his injuries this morning during treatment. According to the administration of Mahatma Gandhi Hospital, Jodhpur, the condition of five injured persons remains critical. Meanwhile, DNA samples are being collected in Jodhpur and Jaisalmer hospitals to establish the identity of the victims, as several bodies were badly charred and beyond recognition. Dr. Fateh Singh Bhati, Superintendent of Mahatma Gandhi Hospital, Jodhpur said that the identification process may take up to 24 hours. It may be recalled that the tragic incident occurred yesterday afternoon when a

private AC sleeper bus travelling from Jaisalmer to Jodhpur caught fire due to a suspected short circuit in the air-conditioning system. Nineteen passengers were burnt to death on the spot, while two others died during treatment. Around 15 injured passengers are undergoing treatment at Mahatma Gandhi Hospital in Jodhpur. Officials said that most of the victims belong to Jaisalmer, Jodhpur, and nearby districts.

**<><><>JITENDRA DWIVEDI/JAIPUR/MAIL/1325 HRS**

**MANOGYAN : SAPNA DP-I 15.10.2025**

**KARNATAKA-SITHARAMAN**

Union Finance Minister Nirmala Sitharaman inaugurated the Farmers Training and Common Facility Centre at Methagal village of Koppal in North Karnataka today. The facility built with the financial assistance under MPLADS was executed by NABARD. Addressing the gathering, the Finance Minister said that the training centre and common facility will help Farmers Producers Organisation and others in food processing along with introduction of modern farming techniques. She informed that the Centre has the capability to process 840 metric tonne of Mango and 600 metric tonne of papaya and prepare dry powder, juice and pulp. The products are certified by FSSAI and hence will have easy market access in cities. The value addition of farm produce, she added, will benefit the farmers by improving their revenue. The Finance Minister assured the farmers that the Government is for their welfare. She said in the recent GST reforms, the taxes on tractors, tillers, agri machineries, bio pesticides, fertilisers and micro nutrients were reduced from 12 percent to five or zero percent. Speaking about the introduction of Dhan Dhanya Krishi yojana by the Prime Minister, she said that the programme will help farmers to procure quality seeds, advanced farming techniques, market access, water conservation like per drop more crop and irrigation upgradation.

**<><><>SUDHINDRA/BENGALURU/MAIL/1318 HRS**

**SANJIO EP-I 15.10.2025**

**NAXAL- MHA**

The Government has said that the number of districts most affected by Naxalism have been brought down to three from six. Now only Bijapur, Sukma and Narayanpur in Chhattisgarh are the most affected districts by Left Wing Extremism-LWE. In a statement, the Ministry of Home Affairs

said that these numbers showcase a giant stride towards the Narendra Modi government's determination of building a Naxal-free Bharat. It said, this year, the operational successes have surpassed all previous records wherein three hundred twelve LWE cadres have been eliminated. It said that more than eight hundred LWE cadres have been arrested and more than one thousand six hundred shunned the path of violence by surrendering to join the mainstream.

The Ministry said that under the Modi Government, by rigorous implementation of National Action Plan and Policy, government is committed to completely eradicate Naxal menace by 31st March 2026.

**<><>AMAN/1729**

**SANJIO: MEENU EP-I**
**15.10.2025**
**CHHATTISGARH-MAOISTS**

In Chhattisgarh, twenty-seven Maoists surrendered in Sukma district today. Among them are ten women Maoists. Sixteen of these surrendered ultras were carrying a total reward of fifty lakh rupees on their heads.

They laid down arms before Sukma Superintendent of Police Kiran Chavan and other senior officers of the Police and the Central Reserve Police Force at the district headquarters.

Each surrendered Maoist will be provided an incentive of fifty thousand rupees along with other benefits under the Chhattisgarh Government's rehabilitation policy.

**<> Vikalp Shukla/Chhattisgarh/MAIL/1718**